క్లుప్తంగా

శ్రామిక్ విజ్ఞాన కేంద్రంలో పుస్తక దినోత్సవం



మాట్లాడుతున్న డాక్టర్ శివబాబు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని శ్రామిక్ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ప్రపంచ పిల్లల పుస్తక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రామిక్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డాక్టర్ శివబాబు మాట్లాడుతూ పుస్తకపఠనం వలన దేశాలు, సంస్కృతీ, చరిత్ర, ప్రకృతి, మంచి, చెడు వంటి ఎన్నో విషయాలు పిల్లలు తెలుసుకోగలుగుతారని ఆయన అన్నారు. పిల్లల్లో పుస్తక పఠన అభిరుచిని పెంపొందించేందుకు శ్రామిక్ విజ్ఞాన్ కేంద్రం మొబైల్ లైబ్రరి నిర్వహణ, కథలటీలు, పిల్లల కథల పుస్తకప్రచురణ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 60 మంది పిల్లలు పాల్గొని తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ, హిందీ భాషల్లో ఉంచిన అనేక పుస్తకాలు ఉత్సాహంగా చదివి సారాంశాన్ని పరస్పరం వివరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ బి.రాంచందర్, కోశాధికారి ఎస్.మహిపాల్, కమిటీ సభ్యులు శ్రీనివాస్, టీచర్లు రాజేష్, ప్రజ్ఞ, మేఘన తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత



ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్‌పూర్ మండలం బీరంగూడకు చెందిన షేక్ జమాల్ పాషాకు వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2లక్షల ఎల్ఓసిని ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో మహిపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీధర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

ప్యాడ్‌లు, పెన్నులు అందజేత



ప్యాడ్‌లు అందజేస్తున్న నవీన్‌కుమార్

న్యాల్‌కల్(జహీరాబాద్): స్థానిక కస్తూర్బాగాంధీ(కేజీబీవీ) విద్యాలయంలో పదోతరగతి బాలికలకు న్యాల్‌కల్‌కు చెందిన నవీన్‌కుమార్ పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు ఇతర సామగ్రిని అందజేశారు. ఆదివారం మధ్యాహ్నం విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నవీన్ కుమార్ మాట్లాడుతూ సోమవారం నుంచి పదోతరగతి పరీక్షలు ఉన్నందునా భయపకుండా పరీక్షలు బాగా రాయాలని ఆయన కోరారు.

రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వ రద్దును నిలిపివేయాలి

- ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహా రెడ్డి

పటాన్‌చెరు టౌన్: రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత రద్దును వెంటనే నిలిపివేసి, తిరిగి పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగింపజేయాలని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని జాతీయ రహదారిపై ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్లమెంట్‌లో ప్రశ్నించినందుకు రాహుల్ గాంధీపై కక్షగట్టి ఆయన సభ్యత్వాన్ని రద్దు చేశారన్నారు. ఈ విషయంలో ఇప్పటికైనా నరేంద్రమోడీ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. వెంటనే రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు యువరాజ్, కిషన్, సంతోష్, రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

బీరప్పస్వామి ఉత్సవాల్లో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



దేవతామూర్తులను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

మునిపల్లి(అందోల్): బీరప్పస్వామి ఉత్సవాల్లో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పాల్గొని దేవతామూర్తులను దర్శించుకున్నారు. ఆదివారం మండలంలోని హస్నాబాద్ గ్రామంలో బీరప్ప స్వామి వేడుకలకు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ హాజరయ్యారు. స్థానిక నాయకులు, జాతర నిర్వాహకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. సర్పంచ్ హన్మంతు, నాగార్జున, నాయకులు మల్లేశ్ యాదవ్, విశ్వనాథం, జైపాల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కోతులతో భయం భయం



జిన్నారంలోని ఓ ఇంటిపై కోతుల గుంపు

- ఇళ్లపై దాడి
- ఇబ్బందుల్లో జనం

జిన్నారం(పటాన్‌చెరు): ప్రతి ఇంటి ముందు నిత్యం పదుల సంఖ్యలో కోతులు కాపు కాస్తున్నాయి. తలుపులు తీస్తే చాలు ఇంట్లోకి చొరబడి అందినకాడికి వస్తువులను ఎత్తుకెళుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో వేల సంఖ్యలో ఉన్న కోతులను తరలించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు. జిన్నారం, గుమ్మడిదల మండలాల పరిధిలోని అన్ని గ్రామాల్లో కోతుల సంఖ్య భారీగా పెరిగింది. కోతుల గుంపును చూసి ప్రజలు భయపడుతున్నారు. తలుపులు తెరిస్తే చాలు చొరబడుతున్నాయి. ఇళ్లలోని వస్తువులను చెల్లాచెదురు చేస్తున్నాయి. ఏమైన తినే వస్తువులు ఉంటే ఎత్తుకెళ్తున్నాయి. కోతులను తరిమేందుకు ప్రయత్నిస్తే వారిపై ఎదురుదాడి చేస్తూ వారిని కూడా గాయపరుస్తున్నాయి. దీంతో ఇళ్లలోని ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఇంటి బయట ఎలాంటి తినే వస్తువులు పెట్టినా సరే కోతుల గుంపు దాడి చేసి వాటిని తింటున్నాయి. పెంకుటిళ్లపై గుంపులుగా వస్తున్న కోతులు పెంకులను తీసేస్తున్నాయి. కోతులను ఇళ్లపై నుంచి వెళ్లగొట్టేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కోతుల దాడిలో చిన్నారులు గాయాలపాలవుతున్నారు. చిన్నారులు ఒంటిరిగా బయటకు వెళ్లేందుకు కోతులను చూసి జంకుతున్న పరిస్థితులు ఉన్నాయి. కొత్తపల్లి, నల్లవల్లి, మంబాపూర్, గుమ్మడిదల, జిన్నారం, వావిలాల, గడ్డపోతారం, ఖాజీపల్లి గ్రామాలు అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉండటంతో కోతులు గ్రామాల్లోకి సులువుగా వచ్చేస్తున్నాయి. ఇతర జిల్లాల్లో వేల సంఖ్యలో ఉన్న కోతులను పట్టి గుమ్మడిదల, జిన్నారం మండలాల్లోని సమీప అటవీ ప్రాంతాల్లోకి వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామాల్లోకి కోతులు రాకుండా ఉండేలా అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది

ఇంటి తలుపులు తెరిస్తే చాలు కోతులు ఇళ్లలోకి చొరబడుతున్నాయి. దీంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కోతుల సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

– జ్యోతి, జిన్నారం

అడవుల్లో పండ్ల తోటలు పెంచేలా చర్యలు

కోతులు అడవుల్లోకి వెళ్లేలా అడవుల్లో పండ్ల తోటలను పెంచే విధంగా చర్యలు చేపడుతున్నాం. కోతుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం.

– షహీన్, అటవీశాఖ అధికారి

సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ తరలింపు విరమించుకోవాలి



మాట్లాడుతున్న రాజు

కొండాపూర్(సంగారెడ్డి): ఉమ్మడి జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంగారెడ్డి నుంచి తరలించే ప్రక్రియను విరమించుకోవాలని బహుజన సేన రాష్ట్ర నాయకుడు దప్పు రాజు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని మల్లెపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పటాన్‌చెరుకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. తక్షణమే సంగారెడ్డి నుంచి ఉమ్మడి జిల్లా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలించే ప్రక్రియ నిలిపివేయాలన్నారు. ఈ సమావేశంలో బహుజన సేన నాయకులు కిషోర్ కుమార్, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల మాసంగా జరుపుకుందాం



మాట్లాడుతున్న మాణిక్యం

నారాయణఖేడ్: ఏప్రిల్‌ను మహనీయుల మాసంగా జరుపుకుందామని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్యం పిలుపునిచ్చారు. ఆదివారం ఖేడ్‌లో డివిజన్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15తేదీ వరకూ అంబేడ్కర్, పూలే సందేశ్ బైక్‌యాత్రలు, 15 నుంచి 30 వరకూ అంబేడ్కర్, పూలే జాతరలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. ఈ నెల 5న జగ్జీవన్‌రామ్, 11న జ్యోతిబాపూలే, 14న అంబేద్కర్ జయంతిలను ఘనంగా నిర్వహించాలన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొటారి నర్సింహులు, డివిజన్ బాధ్యులు ప్రవీణ్ కుమార్, శంకర్, సంజయ్‌రామ్, సంజీవ్‌కుమార్, ప్రశాంత్, అరుణ్ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



మసీద్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లిలో రూ.22లక్షలతో నిర్మించిన మసీద్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పరమత సహనానికి నియోజకవర్గం మారుపేరన్నారు. నియోజకవర్గంలో కుల, మత, ప్రాంత, వర్గ తేడాలేకుండా అన్ని మతాలకు పెద్దపీట వేస్తూ వారివారి ప్రార్థన మందిరాల నిర్మాణాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్ నాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాల్లారెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, నాయకులు శ్రీపాల్ రెడ్డి, ఉమేశ్‌లు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌టీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా కల్యాణి



కల్యాణికి నియామక పత్రం అందిస్తున్న నాయకులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేర అంకెనగారి కల్యాణిని జిల్లా మహిళ అధ్యక్షురాలిగా నియమించామని అధ్యక్షుడు బాపు మల్ శెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోవింద్ యాదవ్, సంగారెడ్డి తాలూకా ఇన్‌చార్జి సాయినాథ్ రెడ్డి, బాబుగౌడ్, సతీష్, అరవింద్ గౌడ్ పాల్గొన్నారు.

మల్లన్న జాతరలో ఎమ్మెల్యే పూజలు



జాతరలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి

కంది(సంగారెడ్డి): కంది మండల పరిధిలోని జుల్కల్‌లో మల్లన్నస్వామి జాతర ఘనంగా జరిగింది. ఆదివారం ఎమ్మెల్యే జగ్గారెడ్డి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం నుంచి ఆలయం వరకు బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ జాతరలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు



పురస్కారం అందుకుంటున్న సిద్దేశ్వర్‌స్వామి



హైదరాబాద్‌లో అవార్డు అందుకుంటున్న శేఖర్



నారాయణఖేడ్ అవార్డు అందుకుంటున్న శివ

జోగిపేట(అందోల్): వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న అందోల్‌లోని తిరుమల ఫౌండేషన్‌కు మహానంది జాతీయ పురస్కారం దక్కింది. హైదరాబాద్‌లోని తెలుగు, వెలుగు సాహితీ స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను గుర్తించి నంది అవార్డులను హైదరాబాద్‌లోని కళా సుబ్బారావు కళావేదికలో ఆదివారం అందజేశారు.

నారాయణఖేడ్: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏఎన్ఎస్ 24 టీవీ ఉగాది మహానంది పురస్కారాల్ని ప్రకటించింది. కళారంగంలో సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం అనంతసాగర్‌కు చెందిన పత్ర చిత్రకారుడు గుండు శివకుమార్ పురస్కారానికి ఎంపికయ్యాడు. విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవంలో విజయవాడ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, సంస్థ బాధ్యులు అశోక్, నాగరాజు తదితరులు శివకుమార్‌ను సన్మానించి తమ చేతుల మీదు గా మహానంది పురస్కారంతో పాటు ప్రశంసపత్రాన్ని అందజేశారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): అర్చక పురోహిత రంగంలో ఉత్తమ సేవలందించిన మండల పరిధిలోని టేకూర్ గ్రామానికి చెందిన మడపతి మల్లికార్జున్‌స్వామి, మడపతి సిద్దేశ్వర్ స్వామి నంది పురస్కారం అందుకున్నారు. బక్కయ స్వామి కుమారులు ఇద్దరు హైదరాబాద్‌లోని ఈసీఐఎల్ కషాయిగూడ శివాలయంలో ఒకరు, సాయిబాబ ఆలయంలో మరొకరు అర్చక, పురోహితులుగా పని చేస్తున్నారు. వారి సేవలను గుర్తించిన తెలుగు వెలుగు స్వచ్ఛంద సంస్థ వారికి నంది పురస్కారాలను అందజేసింది.

సంక్షిప్త వార్తలు

◆ డబుల్‌బెడ్రూం ఇళ్ల పంపిణీ చేయండి

నారాయణఖేడ్: జూకల్ శివారులో నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇళ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని లంబాడ హక్కుల పోరాటసమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రకాష్ రాథోడ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన సంఘం నాయకులతో కలిసి ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూకల్ శివారులో డబుల్ బెడ్రూం ఇళ్లకు శంకుస్థాపన చేసి తొమ్మిదేళ్లవుతోందన్నారు. ఇప్పటికీ ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేయలేదన్నారు. 75శాతం పూర్తయిన ఇళ్లను పంపిణీ చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఆ ఇండ్లు శిథిలావస్థకు చేరకముందే లబ్ధి దారులకు పంపిణీ చేయాలని ఆయన కోరారు. సంఘం డివిజన్ బాధ్యులు శ్రీనివాస్ రాథోడ్, వంశీ, వినోద్, దత్తు, రఘు, జైపాల్, విజయ్ పాల్గొన్నారు.

◆ నేడు వారంతపు సంత మార్కెట్ వేలం

వట్‌పల్లి(అందోల్): మండల కేంద్రమైన వట్‌పల్లి వారంతపు సంత మర్కెట్ 2023–24 సంవత్సరానికి గాను సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు సర్పంచ్ పి.సురేఖ తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనదలచినవారు గ్రామ పంచాయతీకి ఎటువంటి బకాయిలు ఉండొద్దన్నారు. రూ.5వేల నగదు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని ఆమె కోరారు.

◆ ఘనంగా మట్టల ఆదివారం

కోహీర్(జహీరాబాద్): మండలంలోని ఆయా గ్రామాల్లో క్రైస్తవ సోదరులు మట్టల ఆదివారం పుణ్య తిథి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. క్రైస్తవ భక్తి గీతాలు పాడుతూ చిన్నారులు ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

జహీరాబాద్ టౌన్: ఈస్టర్ పురస్కరించుకుని క్రైస్తవ సోదరులు మట్టల ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈస్టర్ పండగకు ముందు వచ్చే ఆదివారాన్ని మట్టల ఆదివారంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఈత కొమ్మలకు రంగు రంగుల పూలను అలంకరించి ఏసుక్రీస్తు కీర్తనలు పాడుతూ ర్యాలీలు నిర్వహించారు.

◆ ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించాలి

సదాశివపేట(సంగారెడ్డి): ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించాలి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పులిమామిడి రాజు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణ పరిధిలోని సిద్దాపూర్ కాలనీలోని రేణుక ఎల్లమ్మ మందిరం ఆవరణలో పట్టణ ముదిరాజ్ యువజన సంఘం ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గారల తుల్జ రామ్‌ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ రాయపాడ్ రమేశ్, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు నక్కల గణేశ్, ప్రధాన కార్యదర్శి బెస్త రాము తదితరులు పాల్గొన్నారు.

◆ హనుమాన్ మందిర అభివృద్ధికి కృషి

సదాశివపేట(సంగారెడ్డి): సంజీవని పర్వత హనుమాన్ మందిర అభివృద్ధికి సహకరిస్తానని 20వ వార్డు కౌన్సిలర్ ఆకుల శివకుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని సిద్ధాపూర్ కాలనీలోగల సంజీవని పర్వత హనుమాన్ మందిరం అభివృద్ధికి కౌన్సిలర్ ఆకుల శివకుమార్ రూ. 21 వేలను ఆలయ పూజారి చంద్రశేఖర్ స్వామికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి శివకుమార్, శ్రీనివాస్‌గుప్త, ముంగి మల్లేశం, రాచన్నస్వామి, రుద్రప్ప, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

◆ కాంగ్రెస్‌లో చేరిక

జోగిపేట(అందోల్): అందోల్ బీఆర్ఎస్‌కి చెందిన మొల్లమ్మ సురేశ్, కొత్తగొల్ల లింగం(కిషోర్), నాగయ్య, సత్యనారాయణలతో పాటు పలువురు ఆదివారం మాజీ డిప్యూటీ సీఎం సి. దామోదర్ రాజనర్సింహా ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. మున్సిపల్ కౌన్సిలర్ హరికృష్ణగౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు, మాజీ కౌన్సిలర్ ప్రదీప్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



పరీక్ష కేంద్రంలో హాల్ టికెట్ నంబర్లు వేస్తున్న ఉపాధ్యాయుడు

పటాన్‌చెరు టౌన్: పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ పీపీ రాథోడ్ తెలిపారు. సోమవారం నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభ నేపథ్యంలో పరీక్ష సెంటర్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ...పటాన్‌చెరు, అమీన్‌పూర్‌లలో 17 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. పటాన్‌చెరు మండలంలో 2,792 మంది విద్యార్థులు, అమీన్‌పూర్‌లో 846 మంది మొత్తంగా మండలంలో 3,638 విద్యార్థులు పరీక్ష రాయనున్నారని చెప్పారు. పరీక్ష ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12.30వరకూ ఉంటుందన్నారు. విద్యార్థులు పరీక్ష సమయం కంటే గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆయన సూచించారు.

నేటి నుంచి పదోతరగతి పరీక్షలు

మునిపల్లి(అందోల్): సోమవారం ఉదయం 9.30 నుంచి పదోతరగతి పరీక్షలు జరుగుతాయని ఎంఈఓ దశరథ్ ఆదివారం తెలిపారు. ఉదయం 8.40 గంటల వరకూ పరీక్ష కేంద్రంకు విద్యార్థులు చేరుకోవాలని సూచించారు. కంకోల్, మునిపల్లి మోడల్ స్కూల్, బుదేరా ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెద్దచల్మెడ, కంకోల్‌లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు.

దాహార్తిని తీర్చేవి చలివేంద్రాలు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు టౌన్: బాటసారులకు దాహార్తిని తీర్చేవిధంగా చలివేంద్రాలు ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. సమాజ సేవలో శ్రీ భగవాన్ సత్యసాయి బాబా సేవాసమితి సేవలను ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవికాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం స్ఫూర్తి దాయకమన్నారు. అనంతరం సత్యసాయి బాబా పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, చంద్రశేఖర్, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్సా శ్యాంరావు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఇన్‌స్పెక్టర్ సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో దాతలు ముందుకొచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేయొచ్చన్నారు. దీంతో బాటసారులకు, వాహనదారులకు దాహార్తి తీర్చొచని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శశికాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉపాధ్యాక్షుడు ప్రభాకర్ రెడ్డి, నాయకులు ఎల్. రవీందర్, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తూర్పు శ్రీనివాస్, అరుణ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రాములు, వినోద్‌కుమార్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక సేవల్లో పాల్గొనాలి

జహీరాబాద్ టౌన్: విద్యార్థులు సామాజిక సేవల్లో పాల్గొనాలని జహీరాబాద్ టౌన్ ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. మండలంలోని అల్గోల్‌లో ఆచార్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వాలంటీర్లతో సమావేశమై మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే దేశ ప్రగతి ఆధారపడి ఉందన్నారు. పల్లెల అభివృద్ధికి యువత, విద్యార్థులు తమవంతు సహాయ సహకారాలను అందించాలన్నారు. వాలంటీర్ల సంస్కృతి కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికుమార్, ప్రోగ్రాం అధికారి రామచంద్రం, అధ్యాపకులు దత్తు, నందుగౌడ్, రమేశ్‌లు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ఝరాసంగం(జహీరాబాద్): ప్రతీ ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సూచించారు. ఆదివారం మేదపల్లిలో జహీరాబాద్ పట్టణంలోని ఆచార్యా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చెత్తాచెదారాన్ని తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. బీసీ కాలనీలో పాడైన అంతర్గత రోడ్డుకు కంకర వేసి బాగు చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలు, పౌష్టికాహారం గురించి ప్రజలకు వివరించారు. మొక్కలు నాటడం, బాల్య వివాహాల నిర్మూలన, మరుగుదొడ్ల నిర్మాణాలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరమేశ్వర్‌పాటిల్, పంచాయతీ కార్యదర్శి కాంచన రాథోడ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో నగర సంకీర్తన

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని శాంతినగర్ శివాలయంలో ఆదివారం భక్తి శ్రద్ధలతో నగర సంకీర్తన నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు హనుమాన్ మందిరం నుంచి భజనలు చేస్తూ కీర్తనలు ఆలపిస్తూ ఉత్సాహంగా పాదయాత్ర నిర్వహించారు. శివాలయం ప్రాంగణంలో భక్తులు నృత్యాలు చేస్తూ భగవంతుడి నామస్మరణ చేశారు.

సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళి



జహీరాబాద్ టౌన్: నివాళులు అర్పిస్తున్న నాయకులు

జహీరాబాద్ టౌన్: సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి పురస్కరించుకుని జహీరాబాద్ గౌడ సంఘం నాయకులు ఆదివారం ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. అల్గోల్ చౌరస్తాలో సర్దార్ పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్, విఠల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రంగయ్యగౌడ్, అంజయ్యగౌడ్, నర్సింహాగౌడ్, శంకర్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, సంతోష్ గౌడ్, దత్తు, నాగరాజ్, చంద్రయ్య, మధుశేఖర్ గౌడ్‌లు పాల్గొన్నారు.

నారాయణఖేడ్: కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లో నిర్వహించారు. పట్టణంలోని ఆక్సిజన్ పార్కు ఎదుట సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర ఆహార సంస్థ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా, స్థానిక బాధ్యులు అంజాగౌడ్, శంకర్‌గౌడ్, రాజుగౌడ్, ప్రభాకర్‌గౌడ్, చింటు గౌడ్, నర్సింహులు గౌడ్, రవిగౌడ్, లోకేష్ గౌడ్, కృష్ణాగౌడ్, కృష్ణమూర్తి, సిద్దు, వెంకట్ తదితరులు ఉన్నారు. ఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుర్కాపల్లి అంజాగౌడ్, భూమాగౌడ్, సాయాగౌడ్, ప్రభాకర్ గౌడ్, సాయాగౌడ్, జగదీశ్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘం అధ్యక్షుడు రాములుకు సత్కారం



రాములును సత్కరిస్తున్న నాయకులు

జహీరాబాద్: ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఎంజి రాములు యాదవ్‌ను గొల్ల కురుమ, యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని కురుమ యాదవ సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంజి రాములు మాట్లాడారు. ఎంఆర్ఎఫ్ ఎన్నికల్లో తన గెలుపునకు సంఘం సభ్యులు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జి.గుండప్ప, మాజీ జడ్పీటీసీ సభ్యులు నర్సింహులు, పండరినాథ్, సంఘం నాయకులు జి.భాస్కర్, తట్టు నారాయణ, రాజా రమేశ్, మల్లేశ్, మహేశ్, పాండు, ప్రభు, నర్సింహులు, బక్కన్న, రమేశ్‌బాబు, సుభాష్ కావేరి, శ్రీశైలం, అంజన్న, మారుతి, రాజశేఖర్, శ్రీనివాస్, మల్లేశం, విశ్వనాథ్, బక్కప్రభు, ఎం.జి.నర్సింహులు, మొగులయ్య, రాములు, పులేందర్ పాల్గొన్నారు.